Registered No. HSE/49. [Price : Rs. 0.90 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 7] HYDERABAD, WEDNESDAY, MARCH 25, 2015.**

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th March, 2015.

L. A. BILL NO. 7 OF 2015.

A BILL FURTHER TO AMEND THE INDUSTRIAL DISPUTES ACT, 1947, IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH

Be it enacted by the Andhra Pradesh State Legislature in the Sixty-sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Industrial Disputes (Andhra Pradesh Amendment) Act, 2015. *Short title and Commencement.*

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 2-A,

*Central Act 14 of 1947.*

2. In the Industrial Disputes Act, 1947 (herein after referred to as the principal Act) in section 2-A, after the existing sub-section (2), the following sub-section shall be added, namely :-

"(3) Notwithstanding anything in sub-sections (1) and (2), no such dispute or difference between that workman and his employer connected with or arising out of, such discharge, dismissal, retrenchment or termination shall be deemed to be an industrial dispute if such dispute is not raised in conciliation proceeding within a period of three years from the date of such discharge, dismissal, retrenchment or termination :

Provided that the Labour Court or the Conciliation Officer, as the case may be, may consider to extend the said period of three years when the applicant workman satisfies the court or Conciliation Officer that he had sufficient cause for not raising the dispute within the period of three years.".

Substitution of section 25K.,

3. In the principal Act, for section 25K together with marginal heading the following shall be substituted, namely :-

**"Application of Chapter V-B :**

25-K. (1) The provisions of this chapter shall apply to an industrial establishment (not being an establishment of a seasonal character or in which work is performed only intermittently) in which not less than three hundred workmen were employed on an average per working day for the preceding twelve months.

(2) Without prejudice to the provisions of sub-section (1), the State Government may, if satisfied that maintenance of industrial peace or prevention of victimization of workmen so requires, by notification in the official gazette apply the provisions of this chapter to an industrial establishment (not being an establishment of a seasonal character or in which work is performed only intermittently) in which such number of workmen which may be less than three hundred but not less than one hundred, as may be specified in the notification, were employed on an average per working day for the preceding twelve months.

(3) If a question arises whether an industrial establishment is of a seasonal character or whether work is performed therein only intermittently, the decision of the State Government thereon shall be final.".

4. In the Principal Act, in the Fifth Schedule, under the heading II on the part of workmen and trade unions of workmen, to item 5, the following explanation shall be added namely :- Amendment of Fifth Schedule.

"**Explanation :-** For the purpose of this paragraph, 'go slow' means any such activity by any number of persons, employed in any industry, acting in combination or with common understanding, to slow down or to delay the process of production or work purposely whether called by work to rule or by any other name so as the fixed or average or normal level of production or work or output of workman or workmen of the establishment is not achieved :

Provided that all necessary ingredients or inputs for standard quality production or work are made available in time and in sufficient quantity.".

## STATEMENT OF OBJECTS AND REASONS

In the Industrial Disputes Act, 1947 as mentioned in its application to the State of Andhra Pradesh, under Section 2-A of the Act, no time limit is prescribed for raising disputes connected with or arising out of discharge, dismissal, retrenchment or termination of an individual workman and sometimes such disputes are raised after lapse of many years which cause difficulties in settlement of disputes. It is, therefore, proposed that a time of three years be provided for rising the industrial disputes covered under section 2-A and the time limit so prescribed could be extended by the competent authority of sufficient grounds.

Section 25 K provides for applicability of chapter V(B) of the Act and this chapter is applicable to such industrial establishment (not being an establishment of a seasonal character or in which work is performed only intermittently) in which not less than" one hundred" workmen were employed on an average per working day for the preceding twelve months. In such establishments, prior permission of the State Government is rerquired for the employer before effecting lay off, retrenchment or closure. It is proposed to increase the number of workmen from one hundred to three hundred, which would help and encourage the employers to employ more number of workers in the establishment. However, if State Governament is satisfied that maintenance of industrial peace or for prevention of victimization of workmen so required it could apply the provisions of the Chapter VB to an industrial establishment in which less than three hundred but not less than one hundred workmen are employed.

The term "go slow" is included in item 5 under the heading II- on the part of workmen and Trade Unions of workmen of the Fifth Schedule of the said Act. But the same has not been defined, which causes difficultiy in disposal of matters relating to "go slow". Therefore, for the purpose of removing this difficulty, an explanation to item 5 is proposed to be added so as to define the terms "go slow".

The Bill seeks to give effect to the above decision.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2) and 3(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 7వ శాసనసభ బిల్లు

## పారిశ్రామిక వివాదముల చట్టము, 1947ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును పారిశ్రామిక వివాదముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లోని 2-ఏ పరిచ్ఛేదములో, ప్రస్తుతమున్న ఉప-పరిచ్ఛేదము (2) తర్వాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా :- 2-ఏ పరిచ్ఛేదమునకు సవరణ. 1947లోని 14వ కేంద్ర చట్టము.

"(3) ఉప-పరిచ్ఛేదపు (1) మరియు (2)లలో ఏమియున్నప్పటికినీ, కార్మికునికి అతని యజమానికి మధ్య అట్టి విమోచన, బర్తరపు, తొలగింపు లేదా ఉద్యోగ సమాప్తికి సంబంధించి లేదా వాటి నుండి ఉత్పన్నమయ్యే అట్టి వివాదమును లేదా విభేదమును అట్టి విమోచన, బర్తరపు, తొలగింపు లేక ఉద్యోగ సమాప్తి తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి లోపల రాజీ ప్రొసీడింగులో ప్రస్తావన చేయకుండిన యెడల పారిశ్రామిక వివాదముగా భావించరాదు :

అయితే, దరఖాస్తుదారైన కార్మికుడు మూడు సంవత్సరముల కాలావధి లోపల వివాదమును ప్రస్తావన చేయకుండా ఉండుటకు తనకు తగిన కారణం ఉన్నదని న్యాయస్థానము లేదా రాజీ అధికారిని తాను సంతృప్తిపరచినపుడు సందర్భానుసారం కార్మిక న్యాయస్థానము లేదా రాజీ అధికారి, సదరు మూడు సంవత్సరముల కాలావధిని పొడిగించుటకై పరిశీలించవచ్చును.".

25-కె పరిచ్ఛేదమును ఉంచుట.

3. ప్రధాన చట్టములో, మార్జినలు శీర్షికతోపాటు 25-కె పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :-

"అధ్యాయము V-బిని వర్తింపచేయుట

25-కె.(1) ఈ చట్టము యొక్క నిబంధనలు, గడచిన పన్నెండు మాసములలో ఒక పని దినమునకు సగటుగా మూడు వందల మంది కార్మికులకు తక్కువ కాకుండా నియమించబడి వున్న పారిశ్రామిక సంస్థ (సీజనలు స్వభావం గల సంస్థ లేదా కేవలం మధ్య మధ్యలో నిలుపుదల చేస్తూ పని నిర్వహించబడుతున్న సంస్థ కానట్టి)కు వర్తించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు భంగము కలుగకుండా, రాష్ట్ర ప్రభుత్వం, పారిశ్రామిక శాంతి నిర్వహణ లేదా కార్మికులపై కక్షసాధింపు చర్యలను నివారించుటకు అట్లు అవసరమని సంతృప్తి చెందిన యెడల, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ఈ అధ్యాయములోని నిబంధనలను, అధిసూచనలో నిర్దిష్టపరచబడినట్లుగా, గత పన్నెండు మాసములలో ఒక పని దినమునకు సగటుగా మూడు వందల మంది కార్మికులకు తక్కువ అయిననూ ఒక వంద మందికి తక్కువ కానట్టి కార్మికులు నియమించబడివున్న పారిశ్రామిక సంస్థ (సీజనలు స్వభావం గల సంస్థ లేదా కేవలం మధ్య మధ్యలో నిలుపుదల చేస్తూ పని నిర్వహించబడుతున్న సంస్థ కానట్టి)కు వర్తింపు చేయవచ్చును.

(3) పారిశ్రామిక సంస్థ సీజనలు స్వభావం గలదా లేక ఆ సంస్థలో కేవలం మధ్య మధ్యలో నిలుపుదల చేస్తూ పని నిర్వహించబడుతున్న సంస్థా అనే ప్రశ్న ఉత్పన్నమైన యెడల, ఆ విషయంపై రాష్ట్ర ప్రభుత్వము యొక్క నిర్ణయం అంతిమమై ఉండవలెను.".

ఐదవ అనుసూచికి సవరణ.

4. ప్రధాన చట్టములోని, ఐదవ అనుసూచిలో, శీర్షిక-II క్రింద కార్మికులు మరియు కార్మికుల ట్రేడ్ యూనియన్ల పక్షాన, 5వ అంశమునకు ఈ క్రింది విశదీకరణను చేర్చవలెను, అదేదనగా :-

"**విశదీకరణ** :- 'పనిలో జాప్యం చేయుట' అనగా ఏదేని ఒక పరిశ్రమలో నియోగించబడిన కొందరు వ్యక్తులు ఉమ్మడిగా లేక ఒక ఉమ్మడి అవగాహనతో, నియమానుసారం పని చేయుట అని గాని లేక ఏదేని ఇతర పేరుతోగాని పిలువబడినప్పటికీ, ఉత్పత్తి ప్రాసెస్‌లో లేక పనిలో కావాలని జాప్యం చేస్తూ ఉత్పత్తిలో లేక పనిలో సంస్థ నిర్ణయించిన సగటు లేక సాధారణ స్థాయిలను చేరకపోవడం అని అర్థము :

అయితే, ప్రామాణిక నాణ్యత గల ఉత్పత్తికి లేక పనికి అవసరమైన అన్ని ముడి సరుకులు (ఇన్‌గ్రీడియన్ట్స్) లేదా ఆవశ్యకాలు (ఇన్‌పుట్స్) తగిన సమయం లోపల తగినంత పరిమాణంలో అందుబాటు ఉండాలి.".

## ఉద్దేశాలు - కారణాలు

పారిశ్రామిక వివాదముల చట్టము, 1947ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింప జేయుటలో, చట్టములోని 2-ఏ పరిచ్ఛేదము క్రింద, వైయక్తిక కార్మికుని విమోచన, బర్తరఫు, తొలగింపు లేదా ఉద్యోగ సమాప్తికి సంబంధించి లేదా వాటి నుండి ఉత్పన్నమయ్యే వివాదములను లేవనెత్తటానికి ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. అయితే, కొన్ని సమయాలలో అనేక సంవత్సరాలు ముగిసిన తరువాత కూడా అట్టి వివాదములను లేవనెత్తడం జరుగుతున్నది. అట్టి వివాదాలను పరిష్కరించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. అందువల్ల, 2-ఏ పరిచ్ఛేదము క్రింద వర్తించే పారిశ్రామిక వివాదములను లేవనెత్తడం కోసం మూడు సంవత్సరాల కాలపరిమితిని నిబంధించలెనని ప్రతిపాదించడమైనది. అట్లు నిర్ణయించిన కాలపరిమితిని తగిన కారణాలపై సమర్థ ప్రాధికార సంస్థ పొడిగించగలదు.

చట్టము యొక్క అధ్యాయం V (బి) వర్తింపు కొరకు 25-కె పరిచ్ఛేదము వీలు కల్పిస్తున్నది. మరియు ఈ అధ్యాయము గడచిన పన్నెండు మాసములలో ఒక పని దినమునకు సగటుగా "ఒక వందమంది" కార్మికులకు తక్కువ కాకుండా నియమించబడి వున్న పారిశ్రామిక సంస్థ (సీజనలు స్వభావం గల సంస్థ లేదా కేవలం మధ్య మధ్యలో పని నిలుపుదల చేస్తూ నిర్వహించ బడుతున్న సంస్థ కానట్టి)కు వర్తింపచేయదగును. అట్టి సంస్థలలో యజమాని లే ఆఫ్, తొలగింపు లేదా పరిసమాప్తిని అమలుచేయుటకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వ పూర్వానుమతిని తీసుకోవలసిన అవసరం ఉంటుంది. కార్మికుల సంఖ్యను ఒక వంద మందికి తక్కువ కాకుండా మూడు వందల మందికి మించకుండా వుండవలెనని ప్రతిపాదించడమైనది. అట్టి ప్రతిపాదనవల్ల సంస్థలో అనేక మంది కార్మికులను నియమింపజేయుటకు యజమానులకు సహాయ పడుతుంది. అదే విధముగా వారిని ప్రోత్సహిస్తుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం, పారిశ్రామిక శాంతి నిర్వహణ లేదా కార్మికులపై కక్ష సాధింపు చర్యలను నివారించుటకు అట్లు అవసరమని సంతృప్తి చెందిన యెడల, ఈ అధ్యాయము V(బి) లోని నిబంధనలను మూడు వందల మంది కార్మికులకు తక్కువ అయిననూ ఒక వంద మందికి తక్కువ కానట్టి కార్మికులు నియమించబడి వున్న పారిశ్రామిక సంస్థకు వర్తింప చేయవచ్చును.

సదరు చట్టపు ఐదవ అనుసూచిలోని కార్మికులు మరియు కార్మికుల ట్రేడ్ యూనియన్ల పక్షాన శీర్షిక-II క్రింద 5వ అంశంలో "పనిలో జాప్యం చేయుట" అను పదమును చేర్చడమైనది. అయితే అదే పదము నిర్వచించబడలేదు, అది "పనిలో జాప్యం చేయుట"కు సంబంధించిన విషయములను పరిష్కరించుటకు ఇబ్బందిని కలుగజేస్తున్నది. కాబట్టి, ఈ ఇబ్బందిని తొలగించు నిమిత్తం, "పనిలో జాప్యం చేయుట" అను పదమును నిర్వచించుటకు వీలుగా 5వ అంశమునకు విశదీకరణను చేర్చవలెనని ప్రతిపాదించడమైనది.

ఈ బిల్లు పైన పేర్కొన్న నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**కె. అచ్చెన్నాయుడు,**
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) మరియు 3(2)లో నిర్ధిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారము నిచ్చుచున్నది.

అట్లు జారీ చేసిన అధిసూచనలన్నియు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షములో ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి. మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

పారిశ్రామిక వివాదముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254 (2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము బిల్లును ప్రత్యేకించుటకు గవర్నరుకు సమర్పించవలెను.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు,
యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

కె. సత్యనారాయణ రావు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.